# సంగ్రహణాత్మక మదింపు -1

## ప్రథమ భాష - తెలుగు

## MODEL PAPER-2025-2026

**తరగతి: 7** **(గరిష్ఠ మార్కులు : 80)** **(సమయం : 2.45 ని॥లు**

**విద్యార్థులకు సూచనలు :**

**1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.**

**2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గంటల సమయం ఉంటుంది.**

**3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.**

**4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా రాయాలి.**

### సెక్షన్ - A

**బహుళైచ్ఛిక ప్రశ్నలు - ప్రతిప్రశ్నకి 4 ఎంపికలు ఉంటాయి మరియు ఆ ఎంపికలలో ఒక ఎంపిక మాత్రమే సరైన సమాధానమవుతుంది.** **20 × 1 = 20**

1. మగువలకి పైడి నగలంటే ఇష్టం. **(గీతగీసిన పదానికి సరియైన అర్థాన్నిగుర్తించండి.)**

   అ) బంగారం ఆ) వెండి ఇ) రాగి ఈ) పంచాలోహం

2. తనువుని పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

   **(గీతగీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి.)**

   అ) ముఖము ఆ) శరీరం ఇ) కాళ్లు ఈ) చేతులు

3. "ఆకాశంలో హరివిల్లుని చూసి ఆశ్చర్యంతో మా మిత్రులకు చూపించాను".

   **(గీతగీసిన పదానికి సరియైన వికృతి పదాన్ని గుర్తించండి.)**

   అ) ఆశ్చరువు ఆ) అచ్చెరము ఇ) ఆశ్చరము ఈ) అచ్చెరువు

4. "ముత్యములను, గాజులను కొనుటకు నవీన తన నెచ్చెలితో చార్మినారికి, మీనా బజార్కి వెళ్ళింది." **ఈ వాక్యంలో కఠిక పదాలు గుర్తించమంటే మీరైతే ఏ పదాన్ని గుర్తిస్తారు.**

   అ) నవీన, నెచ్చెలి ఆ) చార్మినార్, మీనా బజార్

   ఇ) ముత్యము, నవీన ఈ) గాజులు, ముత్యము

5. సిరి గలవానికి గౌరవం లభిస్తుంది. **(గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదం గుర్తించండి.)**

   అ) సంపద ఆ) శీరి ఇ) శ్రీ ఈ) స్త్రీ

6. "ఈ తోటలో అందమైన పువ్వులను కోయరాదు" అనే వాక్యంలో విశేషణ పదం గుర్తించమని అడిగితే మీరు చెప్పే సమాధానం క్రింది వానిలో ఏది?

   అ) కోయరాదు ఆ) పువ్వు ఇ) తోట ఈ) అందమైన

aksharachana.com

7. <u>వేంకటాద్రి</u>పై కొలువున్న దైవం వేంకన్న. **(గీతగీసిన పదానికి విడదీసిన రూపం గుర్తించండి.)**

అ) వేంక + టాద్రి ఆ) వేంకట + ఆద్రి

ఇ) వేంకటా + ద్రి ఈ) వేంకట + అద్రి

8. రాజు ఖడ్గంతో శత్రువులను జయించాడు. కరవాలం చాలా పదునైనది.

**పై వాక్యంలో పర్యాయపదాలను గుర్తించండి.**

అ) రాజు, ఖడ్గం ఆ) యుద్ధం, శత్రువు

ఇ) కరవాలం, ఖడ్గం ఈ) కరవాలం, పదునైనది

9. "శ్రీనాథుడు కాశీఖండమును రచించెను". **ఈ వాక్యంలో 'శ్రీనాథుడు' అనే పదం కింది వానిలో ఏది?**

అ) కర్మ ఆ) కర్త ఇ) క్రియ ఈ) విశేషణం

10. గిరిజ శిరోజాలు పొడవుగా ఉన్నాయి. ఆమె కేశాలు నల్లగా నిగనిగలాడుతున్నాయి.

**పై వాక్యంలో సమానార్థక పదాలు గుర్తించండి.**

అ) శిరోజాలు, నల్లగా ఆ) నిగనిగ, కేశాలు

ఇ) కేశాలు, శిరోజాలు ఈ) గిరిజ, నల్లగా

11. పూర్వ పరస్వరాలకి కొత్త వర్ణం అదనంగా చేరడాన్ని ఏమంటారు?

అ) ఆగమం ఆ) ఆదేశం ఇ) నిషేధం ఈ) సంధి

12. శ్యామల, గీత, రహీం, శ్యామ్ లు పార్కికి వెళ్లారు."మొక్కలను నాటండి. పర్యావరణాన్ని, పచ్చదనాన్ని కాపాడండి" అనే సూచనలు చూశారు. **ఈ వాక్యాలలో క్రియా పదాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా గుర్తించారు. ఎవరు గుర్తించింది సరైన పదం.**

'శ్యామల : నాటండి

రహీం : పర్యావరణం

గీత : పచ్చదనం

శ్యామ్ :కాపాడండి

అ) శ్యామల, శ్యామ్ ఆ) రహీం, శ్యామ్ ఇ) గీత, రహీం ఈ) శ్యామల, గీత

13. కింది వానిలో సకర్మక వాక్యాన్ని గుర్తించండి.

అ) సూర్యుడు అస్తమించాడు. ఆ) పక్షి ఎగురుతుంది.

ఇ) సీత నవ్వింది. ఈ) వినీత్ కథని రాశాడు.

14. గురు + ఉపదేశము ఈ పదాలను కలిపి రాయగా

అ) గురూపదేశం ఆ) గురువు ఉపదేశం

ఇ) గురౌపదేశం ఈ) గురోపదేశం

aksharachana.com

15. తిండి గింజల కొరకు పక్షులు నేలపై వాలాయి. **(గీతగీసిన పదం ఏ విభక్తి ప్రత్యయం)**

అ) ద్వితీయా విభక్తి ఆ) తృతీయా విభక్తి

ఇ) చతుర్ధ విభక్తి ఈ) ప్రథమా విభక్తి

16. కిరణ్ చింతకాయలు తిన్నాడు. **గీతగీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.**

అ) చింత అని పేరు గల కాయ ఆ) చింత యొక్క కాయ

ఇ) చింతలతో కాయ ఈ) చింత కొరకు కాయ

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.**

దేశభక్తితో నిండిన గొప్ప నాయకుడు అటల్ బిహారీ వాజపేయి. భారతదేశానికి తన జీవితం అంకితమిచ్చిన దేశసేవకుడు. ప్రఖ్యాత వక్తగా ప్రజల హృదయాలను గెలుచుకున్న నేత.ఆయన ప్రసంగశైలి ప్రజల్లో జాతీయ గర్వాన్ని పెంచేది. భారతదేశాన్ని అణ్వస్త్రశక్తి కలిగిన దేశంగా తీర్చిదిద్దిన ప్రధాని. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం ద్వారా దేశాన్ని శక్తివంతంగా చేశాడు. ప్రజాస్వామ్య విలువలకు నిబద్ధంగా పనిచేసిన రాజకీయ నేత. పనిచేసిన రాజకీయ నేత. వ్యతిరేక పార్టీలతో కూడిన సంబంధాల్లోనూ గౌరవాన్ని పాటించిన సంయమ నేత. కవిత్వం, సాహిత్యంలో ఆసక్తి కలిగిన నాయకుడు. వాజపేయి గారు ఒక గొప్ప కవి కూడా, దేశం పట్ల తన భావాలను కవిత్వ రూపంలో వ్యక్తపరిచారు.

17. వాజపేయి గారి ప్రసంగశైలి ప్రజల్లో ఏ భావాన్ని పెంచేది?

అ) భయం ఆ) జాతీయ గర్వం

ఇ) అసహనం ఈ) నిర్లక్ష్యం

18. 1998లో వాజపేయి ప్రధానిగా ఏ ముఖ్యమైన విజయాన్ని సాధించారు?

అ) చంద్రయాన్ ప్రయోగం ఆ) పోఖ్రాన్ అణు పరీక్షలు

ఇ) క్రీడా మైదానం నిర్మాణం ఈ) ఐటి రంగ అభివృద్ధి

19. వాజపేయి గారు సాహిత్యంలో ఏ రూపంలో తన భావాలను వ్యక్తపరిచారు?

అ) కథల రూపంలో ఆ) కవిత్వ రూపంలో

ఇ) నవలల రూపంలో ఈ) నాటకాల రూపంలో

20. వాజపేయి గారు వ్యతిరేక పార్టీలతో గౌరవంగా వ్యవహరించారు. నువ్వు స్నేహితులతో ఎలా ఉండాలి?

అ) ఎప్పుడూ గొడవపడాలి ఆ) తిడుతూ మాట్లాడాలి

ఇ) గౌరవంగా, స్నేహంగా ఉండాలి ఈ) వారిని దూరం పెట్టాలి

aksharachana.com

## సెక్షన్ - B

**కింది పదాలకు అర్థాలు రాసి సొంత వాక్యాలలో ప్రయోగించండి.** **2 × 2 = 4**

21. అస్తమానం 22. గవాక్షం

23. కింది వాక్యాలను సరైన క్రమంలో జతపరిచి వాక్యాలను తిరిగి రాయండి. 4 × 1/2 = 2

అ) దక్షిణ భారత దేశంలో ఉన్న చర్చిలలో – ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది.

ఆ) ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు – జరుపుకునే పండుగలలో రొట్టెల పండుగ ఒకటి.

ఇ) హిందూ ముస్లింలు ఐకమత్యంతో – నరసింహుని కల్యాణోత్సవం జరుగుతుంది.

ఈ) కోటప్పకొండ ప్రభల ఉత్సవాన్ని – గుణదల మేరీ మాత చర్చి ఒకటి.

24. లేపాక్షి ఉత్సవానికి సంబంధించిన కిందివాక్యాలలో తప్పు (x) ఒప్పులను గుర్తించండి.

4 × 1/2 = 2

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్న లేపాక్షి ఒక చారిత్రక ప్రదేశం. ( )

ఆ) శివకేశవులకు భేదం లేదని చెబుతూ శివకేశవులను ఎదురెదురుగా ప్రతిష్టించారు. ( )

ఇ) లేపాక్షి బసవయ్య పాటను జాషువా గారు రాశారు. ( )

ఈ) లేపాక్షి పట్టణంలోకి ప్రవేశించేటప్పుడు దేశంలోనే అతిపెద్ద ఏకశిల నంది కనిపిస్తుంది. ( )

## సెక్షన్ - C

**క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**25. కింది పద్యాన్ని పాదక్రమంలో పూరించండి.** **5 × 4 = 20**

క్షమ గలిగిన ........................
.......................................
.......................................
................... సదయుడు తండ్రీ!

**26. ఈ కింది పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.** **4 × 1 = 4**

కందుకమువోలె సుజనుఁడు
గ్రందం బడి మగుడ మీఁదికి న్నెగయుఁ జుమీ
మందుఁడు మృత్పిండమువలెఁ గ్రిందంబడి
యడఁగియుండుఁ గృపణత్వమునన్.

**ప్రశ్నలు:**

అ) సుజనుడు ఏ విధంగా ఉంటాడు?

ఆ) మృత్పిండము వలె ఎవరు ఉంటారు?

ఇ) పై పద్యంలో ఎవరిని గురించి ప్రస్తావించారు?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్ధవంతమైన ప్రశ్న తయారు చేయండి.

aksharachana.com

**27. కింది గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

మేము నీడనివ్వటం మాట అటుంచి ఈ చెరువుగట్టు యిన్నేళ్ళనుంచీ వర్షానికి కరిగిపోకుండా ఉన్నదంటే దానికి కారణం భూమిలోకి మా వేళ్ళు అల్లు కోవటమే! ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. మా పాలూ మా కాయలూ యెన్నో జబ్బులను నయం చేస్తవి. ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. ఊళ్ళో బీదవాళ్లు ఎంతమందో, నా ఆకులతో విస్తర్లు కుట్టుకొని భోజనాలు చేస్తున్నారు. ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. నేనుపోతే నామీద నివసించే ఈ పక్షులన్నీ ఏం కావాలని? నా వేళ్ళను పొయ్యిగా చేసుకొని వంటలు చేసుకునే బీదవాళ్ళంతా యేంకావాలి? అన్నిటికన్నా ముఖ్యంగా మా ప్రాణాలూ అతని ప్రాణాలు వంటివే గదా? మా ప్రాణాలు తియ్యటానికి అతనికేం హక్కుంది. ఎవ్వరు బ్రతకటానికి అర్హులో యెవ్వరు గాదో నిర్ణయించటానికి అర్హుడు తానా?

**ప్రశ్నలు:**

అ) ఈ పేరాలో 'మేము' అని మనతో చెబుతున్నది ఎవరు?

ఆ) మర్రిచెట్టు పాలు, కాయలు వలన ఉపయోగం ఏమిటి?

ఇ) చెరువుగట్టు వర్షానికి కరిగిపోకుండా ఉందంటే కారణం ఏమిటి?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

28. కింద ఇచ్చిన చిత్రాన్ని చూసి కథని ఊహించి మీ సొంతమాటల్లో రాయండి. **1 × 4 = 4**



29. మాయాకంబళి కథను రాసిన రచయితని గురించి రాయండి. **1 × 4 = 4**

akshararchana.com

## సెక్షన్-D

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **$4 \times 8 = 32$**

30. అక్షరం పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

చిన్నిశిశువు గురించి అన్నమయ్య చెప్పిన విషయాలు మీ సొంతమాటల్లో రాయండి.

31. మర్రిచెట్టు తనకు, గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ మాటల్లో రాయండి.

(లేదా)

మాయాకంబళిని రాజు మొదట ఎందుకు కావాలనుకున్నాడు?తరువాత ఎందుకు తిరిగి ఇచ్చేసాడు?

32. సిరిమానోత్సవం జాతర గురించి రాయండి.

(లేదా)

'మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ' ఎందుకో రాయండి.

33. 'పద్య పరిమళాలు' పాఠంలోని పద్యాల ఆధారంగా మీరు తెలుసుకున్న మంచి విషయాలను గురించి రాయండి.

(లేదా)

'మాయాకంబళి' కథ చదివారు కదా! మీకు తెలిసిన ఏదైనా ఒక కథను మీ సొంతమాటల్లో రాయండి.

**గమనిక :**A.P- SA-1:7వ తరగతి తెలుగు మాదిరి ప్రశ్నపత్రం ఈవిధంగా ఉండే అవకాశం ఉంది. మొదటి సెక్షన్ బహుళైచ్ఛిక ప్రశ్నలలో చిన్నచిన్న మార్పులు ఉండవచ్చు.గమనించగలరు.

జోస్యుల - అక్షరార్చన.

akshararchana.com